అమృతమూర్తికి శ్రద్ధాంజలి

అభిమానం, ఆప్యాయత, అనురాగంతో అందరినీ పలకరిస్తూ విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది, కుటుంబ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన మీరు అకస్మాత్తుగా దైవసన్నిధికి చేరినందుకు మిక్కిలి చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...

కీ॥శే॥ శంబంగి తిరుపతిరావు గారు
Rtd., A.E., ఇరిగేషన్
పెదపెంకి గ్రామం, బలిజిపేట (మండలం)
జననం : 01-07-1958 మరణం : 20-09-2024

భార్య : శ్రీమతి శంబంగి కళావతి
కుమారుడు : శంబంగి భరత్‌కుమార్
కోడలు : శ్రీమతి శంబంగి లావణ్య మనుమడు : శంబంగి రుత్విక్
కుమార్తె - అల్లుడు
చీకటి ప్రత్యూషదేవి - చీకటి రామినాయుడు
మనుమడు : చీకటి విద్యాచరణ్‌నాయుడు, మనుమరాలు : చీకటి హిమాంశి
మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ : తే 30-09-2024 దీన సోమవారం నాడు పెదపెంకి గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.

సౌర విద్యుత్తుతో మేలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: గృహ అవసరాలకు సౌరవిద్యుత్తు వినియోగిస్తే లబ్ధిదారులకు లాభంతో పాటు ప్రభుత్వానికి ఖర్చులు తగ్గుతాయని కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సూర్యఘర్ పథకాన్ని వినియోగించేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇళ్లపై ఏర్పాటుకు ముందుకొస్తే ప్రభుత్వం రాయితీలు ఇస్తుందన్నారు.

ఈనాడు
పార్వతీపురం మన్యం

నేటి నుంచి పైడితల్లి ఉత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, విజయనగరం ప్రజల కొంగుబంగారం పైడితల్లి అమ్మవారి నెల రోజుల ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 30తో ముగుస్తాయి. ఇప్పటికే పందిరిరాట, మండలదీక్షలు, సిరిమాను గుర్తింపు, తరలింపు క్రతువులు భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. ఇక్కడ నుంచి ఈ నెల రోజులపాటు భక్తులు మొక్కులు చెల్లించనున్నారు. వచ్చేనెల 10న అర్ధమండల దీక్షలు, 14న తొలేళ్లు, 15న సిరిమానోత్సవం జరుగుతాయి. 22న తెప్పోత్సవం, 27న రైల్వేస్టేషన్ వనంగుడిలో కలశజ్యోతి ఊరేగింపు, 29న ఉయ్యాలకంబాల నిర్వహించనున్నారు. 30న వనంగుడిలో జరిగే చండీ హోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణతో ముగింపు పలకనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం సహాయ కమిషనర్ ప్రసాదరావు తెలిపారు.

అలంకరణలో అమ్మవారు

హుకుంపేటలో సందడి

పైడితల్లి అమ్మవారి ఇరుసు, సిరిమాను వృక్షాలు శనివారం అర్ధరాత్రి హుకుంపేట చేరుకోవడంతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రధాన వీధిలో ఉంచిన వృక్షాన్ని మానుగా మలిచే ప్రక్రియను చేపట్టనున్నారు. ఈలోపే మొక్కులు చెల్లించేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం చీర, రవిక, పసుపు కుంకుమలు సమర్పించారు.

ప్రత్యేక రైళ్లు నడపాలి

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం ఉత్సవాలు, పైడితల్లి సిరిమానోత్సవం నేపథ్యంలో నగరం మీదుగా ప్రత్యేక రైళ్లను నడపాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వాల్తేర్ డివిజన్ డీఆర్‌ఎం కార్యాలయానికి లేఖ రాశారు. భక్తులు, ప్రజల సౌకర్యార్థం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

పెదమానాపురం టు కేరళ

పశువుల అక్రమ రవాణా ఉమ్మడి జిల్లాలో యథేచ్ఛగా సాగుతోంది.. ఒడిశా రాష్ట్రం నుంచి కేరళకు వయా మానాపురం మీదుగా జరుగుతోంది.. రాష్ట్రాల సరిహద్దులు దాటి, విదేశాలకు తరలించేస్తున్నారు. మార్గమధ్యలో అనధికార జంతు కబేళాలకు కొన్నింటిని చేరుస్తున్నారు. ధనదాహంతో వేలాది గోవులు, గేదెలను ముష్కరులు బలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో పరిమితికి మించి పశువులను కుక్కి తీసుకుపోతున్నా.. నిత్యం ఈ దందా సాగుతున్నా.. మూగజీవుల వేదన ఎవరికీ పట్టడం లేదు. ఏటా రూ.కోట్లలో జరిగే ఈ వ్యాపారంపై 'ఈనాడు' పరిశీలనాత్మక కథనం.

ఈనాడు, పార్వతీపురం మన్యం

పెదమానాపురం.. ఇక్కడి సంత ఉమ్మడి జిల్లాలోనే కాదు.. ఇటు ఉత్తరాంధ్ర, అటు ఒడిశాలోనూ ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రతి శనివారం జరిగే సంతలో వేలల్లో పశువుల అమ్మకాలు, కొనుగోళ్లతో భారీ వ్యాపారం జరుగుతోంది. ఒడిశాలోని అప్పర, కొరాపుట్ తదితర సంతల్లో దళారులు పశువులను కొనుగోలు చేస్తారు. అక్కడి నుంచి వాటిని నడిపించుకుంటూ శుక్రవారం మానాపురం తీసుకొస్తారు. పార్వతీపురం, అలమండ, అచ్యుతాపురంలో జరిగే వారపు సంతల్లో కొన్నవాటినీ ఇక్కడికే చేరుస్తారు. వ్యాపారులకు ఒక్కోటి రూ.10 వేల నుంచి రూ.70 వేల వరకు విక్రయిస్తుంటారు. ఆరోగ్యంగా ఉంటే మరింత ధర పలుకుతుంది. వాటిని వాహనాల్లో తరలించేందుకు రవాణా ముఠా సిద్ధంగా ఉంటుంది.

రెండు విధాలా రవాణా..

ప్రతి వారం జిల్లా నుంచి 8 వేల వరకు గోవులను రవాణా చేస్తుంటారు. శనివారం ఉదయం కొనుగోలు జరిగిన తర్వాత రాత్రి వేళల్లో వాహనాల్లోకి ఎక్కించి రవాణా చేస్తారు. విశాఖపట్నం, కాకినాడ, గొల్లప్రోలు, కత్తిపూడి, రాజమహేంద్రవరం, నూజివీడు తదితర ప్రాంతాలకు కాస్త నాసిరకం పశువులు, బాగున్నవి చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాలకు తరలిస్తారు. గమ్యస్థానానికి చేర్చితే ఒక ధర, దారిలో పోలీసులు పట్టుకున్నా సంబంధం లేకుంటే మరోలా రవాణా ఛార్జీలు వసూలు చేస్తుంటారు.

ఒడిశా నుంచి పార్వతీపురం సంతకు తీసుకొచ్చిన పశువులు



ఉమ్మడి జిల్లాలో యథేచ్ఛగా పశువుల రవాణా

యంత్రాంగానికి పట్టని మూగవేదన

రూ.కోట్లలో చీకటి వ్యాపారం



ప్రత్యేక వాహనాల్లో..

రాజమహేంద్రవరం, జామి ప్రాంతాలకు చెందిన కొందరు వీటి రవాణాలో ఆరితేరిపోయారు. లారీ లాంటి ప్రత్యేక వాహనాల్లో రెండంతస్తుల్లా ఏర్పాటు చేసుకున్నారు. అందులో పశువులు నిలబడేలా కాకుండా వాటి కాళ్లు కొట్టి కట్టేస్తారు. సాధారణంగా 15-20 పట్టే వాహనంలో 60-70 వరకు కుక్కేస్తారు. వీటిని అక్కడకు చేర్చేందుకు సుమారు రూ.3 లక్షలు వసూలు చేస్తారని సమాచారం. కేరళ రాష్ట్ర సరిహద్దు దాటితే గమ్యస్థానానికి చేరినట్లేనని భావిస్తారు. అక్కడ వీటి రవాణాపై ఆంక్షలు లేవు.

ఇక్కడ రూ.250.. విదేశాల్లో రూ.6 వేలు..

దేశంలో కిలో రూ.250 నుంచి రూ.400 వరకు విక్రయించే పశుమాంసాన్ని అరబ్ దేశాల్లో రూ.6 వేలుకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కేరళలో దీన్ని వేర్వేరుగా ప్యాక్ చేసి సముద్ర మార్గంలో విదేశాలకు తరలిస్తున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రతివారం రూ.5 కోట్ల లెక్కన ఏటా సుమారు రూ.260 కోట్ల వరకు అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం.



రవాణాకు వాహనంలోకి ఎక్కించిన పశువులు

చెక్‌పోస్టుల్లో అడ్డుకుంటాం..

ఒడిశా నుంచి జిల్లాకు పశువుల అక్రమ రవాణాను చెక్‌పోస్టుల్లో అడ్డుకుంటాం. పాచిపెంట నుంచి జిల్లా సరిహద్దుల వెంబడి నిఘా తీవ్రతరం చేశాం. మూగజీవాలను హింసించి వాహనాల్లో కుక్కేసి తరలించడం నేరం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేర సమీక్షలో ఆదేశించాం. అనుమతి లేకుండా పశువులను వధించి, మాంసం విక్రయించడమూ నేరమే. గాలి, వెలుతురు తగిలే వాహనాల్లోకి ఎక్కించాలి. వాటికి దాణా వేసి, నీరందించాలి. వారపు సంతలు జరిగే రోజుల్లో ప్రత్యేక నిఘా పెడతాం.

- ఎస్వీ మాధవరెడ్డి, ఎస్పీ, పార్వతీపురం మన్యం

మెరుగైన సేవలు అందించాలి

ఎంపీ, మార్క్‌ఫెడ్ ఛైర్మన్లను సన్మానిస్తున్న పంచాయతీరాజ్ ఛాంబరు, సర్పంచుల సంఘం నాయకులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో మెరుగైన సేవలు అందించాలని మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా నియమితులైన కర్రోతు బంగార్రాజును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం జిల్లాశాఖ నాయకులు ఆదివారం నగరంలోని ఎన్జీవోహోంలో ఎంపీ, ఛైర్మన్, డైరెక్టర్ రామకృష్ణనాయుడును సన్మానించారు. పంచాయతీరాజ్ ఛాంబర్లో గతంలో వీరంతా సేవలందించారని ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వైవీబీ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి రాజారావు, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీముత్యాలరావు, జిల్లా నాయకులు సోమునాయుడు, భాస్కరనాయుడు, చిన్న పాల్గొన్నారు.

పడవెక్కితేనే.. పంట ఇంటికి చేరేది!

బలిజిపేట మండలంలోని నూకలవాడ రైతులకు వేగావతి నదికి మరోవైపు సాగు భూములు ఉన్నాయి. కానీ నదిపై వంతెన లేకపోవడంతో ఏటా పంటల సమయంలో ఉత్పత్తులు గ్రామానికి తీసుకువచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు 9 నెలల పాటు నదిలో ప్రవాహం ఉంటుందని, రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. కనీసం కాజ్‌వే అయినా నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై మండల పరిషత్తు కార్యాలయ ఏవో భానుమూర్తి వద్ద ప్రస్తావించగా.. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

సమావేశంలో పాల్గొన్న నాయకులు

అక్టోబరు 2న సత్యాగ్రహ దీక్ష

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన దశల వారీ పోరాటాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు కోరారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం నిర్వహించారు. పుర ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం, బదిలీలు, ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండు చేశారు. అర్బన్ ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పురపాలక ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయేతర సిబ్బందిని కేటాయించాలన్నారు. అక్టోబరు2న సత్యాగ్రహ దీక్ష, 17న డీఈవో కార్యాలయం, 24న డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపడతామని జిల్లా అధ్యక్షుడు టి.రమేష్, గౌరవాధ్యక్షుడు ఎ.భాస్కరరావు, సహాధ్యక్షులు జ్యోతి, కోశాధికారి కె.మురళి తెలిపారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో అంకిత భావంతో నీతి, నిజాయితీలతో 33 సం॥లు పనిచేసి, అధికారులు, సహోద్యోగులు అందరి మన్ననలు అందుకొని, సమాజ అభ్యుదయానికి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మాకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించిన మీరు ఉద్యోగ విరమణ చేయుచున్న శుభసందర్భంగా మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీమతి & శ్రీ సిహెచ్. శ్యామలరావు - వసంతలత గారు
ACP, CRIME, ZONE-II, VISAKHAPATNAM
కుమారుడు : సిహెచ్. కార్తీక్ Senior Design Engineer, Lucid Motors, USA
కుమార్తె - అల్లుడు : కీర్తన Ph.D., HCU, Hyderabad - సాయికృష్ణ Lead Software Engineer, Hyd.
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అభినందనలతో...

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 35 సం॥లు ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి అంకిత భావంతో పనిచేసి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది, ఎందరో అధికారుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ పిట్ట గుంపస్వామి గార్కి ఇవియే మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ... మీ భావి జీవితం నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్య అష్టైశ్వర్యములతో ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ఆకాంక్షిస్తూ...

గౌ॥ శ్రీ పిట్ట గుంపస్వామి గారు
School Asst.(English), ZPH School,
ఉల్లిభద్ర, గరుగుబిల్లి (మండలం)

కూతురు - అల్లుడు
వడ్డి పూర్ణిమ - శ్రీనివాస్
మనవళ్లు: సుహాస్ చక్రహస్త, విరూపాక్ష చక్రవర్తి
ఇట్లు
కుటుంబసభ్యులు
భార్య: కొండంగి సుందరమ్మ
కొడుకు - కోడలు: పిట్ట శ్రీమంత్ శ్రీనివాస్ - కవిత మనుమడు: సోనిక్ శివాన్ష్

సీపీఎస్ రద్దే ప్రధాన అజెండా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసు నిబంధనల సాధన, సీపీఎస్ రద్దే ప్రధాన అజెండాగా ముందుకెళుతున్నట్లు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి (పీఆర్టీయూ) గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. విజయనగరంలో ఆదివారం నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల సదస్సులో ఆయన మాట్లాడారు. ఏకీకృత సర్వీసులపై గత అయిదేళ్లలో కదలిక లేదన్నారు. ఎమ్మెల్సీగా తనకు మళ్లీ అవకాశమిస్తే సాధనకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నష్టం తెచ్చిన 117 జీవోను రద్దు చేయించి, ప్రభుత్వ విద్యావ్యవస్థ పటిష్ఠానికి పనిచేస్తానని చెప్పారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గిరి ప్రసాద్, నాయకులు వి.కరుణానిధి మూర్తి, డి.గోపీనాథ్, బి.అప్పారావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రవీంద్రనాయుడు, డి.శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు రాంబాబు, ఉత్తరాంధ్ర మీడియా ఇన్‌ఛార్జి బి.శివప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర PRTU సదస్సు
PRTU AP

మాట్లాడుతున్న గాదె శ్రీనివాసులనాయుడు

అబ్కారీ ఇన్‌స్పెక్టర్ల నియామకం

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఎక్సైజ్ శాఖను పునర్‌వ్యవస్థీకరించిన నేపథ్యంలో అబ్కారీ ఇన్‌స్పెక్టర్లను నియమిస్తూ ఆ శాఖ సంచాలకుడు నిశాంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పార్వతీపురం స్టేషను ఇన్‌స్పెక్టరుగా కె.సురేష్, సాలూరు- జి.దాసు, కురుపాం- సీహెచ్.జోగమ్మ, సీతానగరం- డి.పద్మావతి, పాలకొండ- కె.సూర్యకుమారిని నియమించారు. పార్వతీపురం ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టరుగా వి.వి.వి.ఎస్.శేఖరబాబు నియమితులయ్యారు.

APICET-2024 SPOT ADMISSIONS
(for Admission into MCA, MBA)
Spot Admissions will be conducted for the left over/not reported/drop out/cancelled seats. The vacant seats are in I MCA, MBA will be filled by the college as per the guidelines issued by the Chairman, APICET-2024. The eligible candidates who have not taken admission in any college so far can attend institutional SPOT ADMISSIONS from 30-09-2024 to 07-10-2024. Interested candidates are required to meet the Principal office with all original certificates, two passport size photos and two sets of all certificates photocopies.
- PRINCIPAL
ADITYA DEGREE & PG COLLEGE
Near RTC Complex, PSR Complex, VIZIANAGARAM.
Ph: 79970 86661, 79970 86662

నిండు కుండల్లా జలాశయాలు

పెద్దగెడ్డలో పుష్కలంగా నీరు

బొబ్బిలి, న్యూస్‌టుడే: వర్షాలు విస్తారంగా కురవడంతో జలాశయాలు నిండు కుండల్లా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఇబ్బంది లేకుండా నీటి నిల్వలు చేరాయి. వట్టిగెడ్డ మినహా అన్ని జలాశయాల్లోనూ నీటి మట్టాలు ఆశాజనకంగానే ఉన్నాయి. జలవనరులశాఖ అధికారులు ఎప్పటికప్పుడు నిల్వలను సమీక్షించి.. అదనపు నీటిని నదుల్లోకి విడిచిపెడుతున్నారు.

సాగునీటికి ఇబ్బంది లేదు..

కావాల్సిన నీటి మట్టాలు కంటే అధికంగానే ఉన్నాయి. జలాశయాల్లో ప్రస్తుతం 4,296 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగుకు రెండు టీఎంసీలు ఉంటే సరిపోతుందని అధికారులు అంటున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు ఇబ్బంది లేదని ఇంజినీర్లు చెబుతున్నారు. పెద్దగెడ్డ, వెంగళాయ జలాశయాల్లో పూర్తిస్థాయి మట్టాలు ఉన్నాయి. ఈ ఏడాది సాగునీటికి ఇబ్బంది లేదని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎస్ఈ రాజరాజేశ్వరి తెలిపారు.



ప్రయాణం.. నరకప్రాయం

శ్రీకాకుళం నుంచి పార్వతీపురం వెళ్లే మార్గంలో ఎర్రన్నగుడి, ఉల్లిభద్ర, అడ్డాపుశిల, నవిరి కాలనీ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. ఎక్కడికక్కడ గుంతలుగా మారి నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు రాకపోకలకు సాహసం చేయాల్సిన పరిస్థితి. ఉల్లిభద్ర వద్ద ఆటోలు రోజూ గోతుల్లో కూరుకుపోతున్నాయి. చేసేది లేక ఇక్కడి గుంతలో స్థానికులు చెక్కలు వేశారు. అడ్డాపుశిల మార్గంలోనూ ఇదే పరిస్థితి. దీనిపై ర.భ.శాఖ ఏఈ ప్రమీల వద్ద ప్రస్తావించగా.. సంతోష్‌పురం నుంచి నవిరి కాలనీ వరకు గోతుల పూడ్చివేతకు రూ.30 లక్షలు మంజూరయ్యాయని, వచ్చే నెలలో పనులు చేపడతామన్నారు.

–న్యూస్‌టుడే, గరుగుబిల్లి

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి చీకటి విజయలక్ష్మి గారు
W/o. (Late) శ్రీ చీకటి నరహరిరావు, నాయుడు వీధి, బెలగాం, పార్వతీపురం
మరణం: 22-09-2024

గుడివాడ వారి ఇంటి పెద్దకుమార్తెగా, చీకటివారి ఇంటి పెద్ద కోడలిగా, పుట్టినింటికి, మెట్టినింటికి వన్నెతెచ్చిన ఆదర్శమూర్తి, మంచికి, మానవత్వానికి పెన్నిధిగా, ప్రేమాభిమానాలకు సన్నిధిగా, మా మాతృమూర్తి అయిన మీరు మంచి మనసుతో, అభిమానంతో, ఆప్యాయతలతో చిరునవ్వుతో మమ్మల్ని ఉన్నత శిఖరాలకుచేర్చి, మాకు సమాజంలో బంగారు భవిష్యత్‌ను ప్రసాదించిన మీరు స్వర్గస్తులైనందుకు మిక్కిలి చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...

కుమారులు - కోడళ్లు మనుమలు / మనుమరాండ్రు
జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రోయ్ - శ్రీమతి చీకటి లక్ష్మి చీకటి అనిష, చీకటి రేష్మసాయి
జడ్జి, గుజరాత్ హైకోర్టు
చీకటి రాణాప్రతాప్ విజయ్‌కుమార్
చీకటి వివేక్ ఆనంద్‌శ్రీనివాస్ - శ్రీమతి చీకటి స్వర్ణలత చీకటి విక్రమాదిత్య నాయుడు,
సీనియర్ సివిల్ జడ్జి, రాజాం మరియు కుటుంబసభ్యులు చీకటి ప్రీతమ్‌రావు

పెద్దకర్మ: తే: 30-09-2024దీన పార్వతీపురంలో "రాయల్ కన్వెన్షన్" నందు జరుగును.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

కాలువ నీరు.. శివారుకు చేరేదెప్పుడో?


పాలకొండ మండలం అట్టలి కూడలి వద్ద అధ్వానంగా దర్శనమిస్తున్న కాలువ

తోటపల్లి జలాశయంలో పూర్తిస్థాయిలో నీరుంది. ప్రధాన కాలువల్లోనూ పుష్కలంగా ప్రవహిస్తోంది. కానీ శివారు ఆయకట్టు ప్రాంతాలకు అందని పరిస్థితి నెలకొంది. పాలకొండ మండలంలోని ఏడో బ్రాంచి పరిధిలోని తుమరాడ, తంపటాపల్లి, బుక్కూరు, అట్టలి, వాటపాగుతో పాటు పాలకొండ, సింగన్నవలస, కొండాపురం, లుంబూరు, గరుగుబిల్లి, ఓని, వడమ, పరుశురాంపురం, పీఆర్‌రాజుపేట, ఒకటో బ్రాంచి పరిధిలోని వీరఘట్టం మండలం తూడి, కిమ్మి, గడగమ్మ గ్రామాల పరిధిలో పంటపొలాలకు సాగునీరు చేరలేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు పూడికలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి కనిపిస్తున్నాయి. అధికారులు వారాబందిని అమలు చేస్తే తమ ప్రాంతాలకు నీరు అందుతుందని పేర్కొంటున్నారు. దీనిపై డీఈ డి.రవికుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. కాలువల బాగుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పాలకొండ

బూర్జ వైపు వెళ్లే కాలువ పరిస్థితి ఇదీ..

బలిజిపేట మండలంలోని గళావల్లి, గంగాడ, నారన్నాయుడువలస, వంతరాం తదితర 15 గ్రామాల్లోని 5000 ఎకరాలకు సాగునీరందించే తోటపల్లి ఉప కాలువ అభివృద్ధికి దూరంగా ఉంది. రెండున్నర దశాబ్దాల క్రితం తవ్విన ఈ కాలువ పరిధిలో నారన్నాయుడువలస వద్ద గోతులు, పూడికలతో నిండిపోయింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సాగునీరు విడుదల చేసినా.. కొన్నిరోజులకే నిలిపివేశారు. దీంతో గంగాడ, నారన్నాయుడువలస ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి నెలకొంది. దీనిపై ప్రాజెక్టు జేఈ విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల నీటిని నిలిపివేశామని, నెమలాం వద్ద గేటు ఉన్నందున సత్వరమే విడుదల చేస్తామన్నారు. నిధులు లేక కాలువను అభివృద్ధి చేయలేకపోయామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

మృత్యువులోనూ అన్యోన్యం

పది రోజుల వ్యవధిలో భార్యాభర్తల మృతి

– న్యూస్‌టుడే, కొమరాడ

ఎం.పార్వతి (పాతచిత్రం)

సుబ్బారావు (పాతచిత్రం)

వారిద్దరిదీ 20 ఏళ్లకు పైగా బంధం. కష్టమొచ్చినా.. కన్నీళ్లొచ్చినా ఒకరికొకరు తోడుగా నిలిచారు. ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉన్న వారిపై విధికి కన్నుకుట్టిందేమో.. పది రోజుల వ్యవధిలో భార్యాభర్తలను మృత్యు ఒడికి చేర్చింది. పిల్లలను ఒంటరిగా మిగిల్చింది.

ఈ హృదయ విదారక ఘటనతో కొమరాడ మండలంలో బట్టిమొగలివలసలో విషాదఛాయలు అలుముకున్నాయి. బట్టిమొగలివలసకు చెందిన ఎం.సుబ్బారావు(48), పార్వతి(42) దంపతులకు ఇద్దరు పిల్లలు పవన్, సంధ్యారాణి ఉన్నారు. సుబ్బారావు పోడు వ్యవసాయం చేస్తుంటారు. పార్వతి అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఇంటిపెద్ద అనారోగ్యానికి గురయ్యారు. పలు ఆసుపత్రులకు తీసుకెళ్లి చూపించినా ఫలితం లేకుండా పోయింది. చివరికి పది రోజుల క్రితం హఠత్తుగా మృతి చెందారు. తట్టుకోలేకపోయిన పార్వతి అస్వస్థతకు గురై మంచం పట్టారు. అప్పటి నుంచి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆమె కూడా తుది శ్వాస విడిచారు. దీంతో పిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు.

పిల్లలను ఆదుకోవాలి..

పవన్ డిగ్రీ చదువుతున్నాడు. సంధ్యారాణి ఇంటర్మీడియట్ వరకు చదివింది. ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉండటంతో చదువు మధ్యలోనే ఆపేసింది. ప్రస్తుతం తల్లిదండ్రుల మరణంతో ఇద్దరూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారిని సిటు నాయకులు కొల్లి సాంబమూర్తి, గ్రామస్థులు ఓదార్చారు. ఆదుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదం.. రెండిళ్లలో విషాదం

బి.దుర్గారావు

బి.శ్రీను (పాతచిత్రాలు)

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చర్చిలో ప్రార్థనలు చేసేందుకు ఓ పాస్టరు భార్యతో కలిసి ఇంటి నుంచి బయలుదేరారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన స్నేహితుడికి ప్రకృతి అందాలు చూపించాలని మరో యువకుడు ద్విచక్ర వాహనంతో బయటకు వచ్చాడు. ప్రమాదవశాత్తూ వీరి వాహనాలు ఢీకొట్టుకోవడంతో ఇద్దరూ మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై నీలకంఠరావు వివరాల ప్రకారం.. కురుపాం మండలంలోని ఆగంగూడకు చెందిన బి.దుర్గారావు (49) దొంబిడిలోని విశ్వవాణి చర్చిలో పాస్టరుగా సేవలు అందిస్తున్నారు. ఈయన భార్య యేమిరి అంగన్వాడీ కార్యకర్త. ఇద్దరు కుమారులున్నారు. దంపతులిద్దరూ ద్విచక్రవాహనంపై చర్చికి వెళ్తున్నారు. ఇదే సమయంలో తిత్తిరి నుంచి ఆవిరిమానుగూడకు చెందిన బి.శ్రీను(22), స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై ఎదురుగా వస్తున్నాడు. బల్లేరుగూడ కూడలి వద్ద ఈ రెండు వాహనాలు ఢీకొన్నాయి. దుర్గారావు, శ్రీనుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మొండెంఖల్లు పీహెచ్‌సీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లికి అండగా ఉంటూ...

శ్రీను తండ్రి గతంలో మృతి చెందారు. దీంతో తల్లికి అండగా ఉంటూ గ్రామంలోనే వ్యవసాయం చేస్తున్నాడు. సీతంపేట మండలంలోని మండ గ్రామానికి చెందిన స్నేహితుడు ఆవిరిమానుగూడ వచ్చాడు. ఇద్దరూ తిత్తిరి గ్రామానికి వెళ్లి, తిరిగొస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీను మృతి విషయం తెలుసుకున్న తల్లి గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఘటనా స్థలంలో దెబ్బతిన్న వాహనం

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

పాచిపెంట, న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ గిరిజన వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పాచిపెంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట సురేష్ వివరాల ప్రకారం.. పద్మాపురం గ్రామానికి చెందిన కె.రాము, జ్యోతి(25) బడ్డీకొట్టు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరికీ ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు పిల్లలున్నారు. భర్త బాధ్యత లేకుండా తిరుగుతున్నాడని ఆమె పలుమార్లు గొడవపడింది. ఎప్పటికీ మార్పు రాకపోవడంతో శనివారం రాత్రి ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో మనస్తాపానికి గురైన జ్యోతి అందరూ నిద్రిస్తున్న సమయంలో వంటగదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అర్ధరాత్రి తర్వాత మెలకువొచ్చిన రాము విగతజీవిగా కనిపించిన భార్యను చూసి ఇరుగుపొరుగు వారిని పిలిచాడు. అప్పటికే ఆమె మరణించింది. ఆమె తల్లిదండ్రులు లక్ష్మి, తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విజయనగరంలోని పీఎస్‌ఆర్ పాఠశాలలో ఆదివారం జరిగిన టెక్నో ఫెస్ట్ అలరించింది. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తరలివచ్చి ప్రాజెక్టులను ప్రదర్శించారు. డిప్యూటీ డీఈవో వెంకటరమణ, ఎంఈవో ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విద్యావిభాగం

ఆదివాసీలకు అండ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకమైన 'జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్'ను అక్టోబరు 2న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఆదిమ తెగలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే దీని ఉద్దేశం. దేశవ్యాప్తంగా వంద జిల్లాల్లో చేపడుతుండగా.. విజయనగరమూ ఎంపికైంది. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆరోజు జరిగే కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

11 మండలాల్లో..

జిల్లాలో 11 మండలాల్లో 53 గ్రామాల్లో ఆదివాసీలు నివసిస్తున్నారు. ఎస్.కోట, గంట్యాడ, బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, గజపతినగరం, గరివిడి, జామి, తెర్లాం, వేపాడ, మెంటాడ మండలాల్లో ఆయా గ్రామాలున్నాయి. ఈ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. గిరిజనులు, ప్రభుత్వ శాఖల అధికారులు ఇందులో పాల్గొననున్నారు. ఈమేరకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశించారు.

అభిప్రాయ సేకరణ

ఇప్పటికే అమల్లో ఉన్న పీఎం జన్‌మన్ 2.0 కార్యక్రమం అమలుతీరుపై గిరిజనుల నుంచి ప్రధాని అభిప్రాయాలు తెలుసుకుంటారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని నాలుగు మండలాల్లో అయిదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. వీటిలో ప్రత్యేక గిరిజన తెగల(పీవీజీటీ) సంక్షేమంతో పాటు ఈ తెగలు నివసించే గ్రామాల్లో విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహనిర్మాణం, తాగునీరు, విద్యుత్తు, పౌష్టికాహారం, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇప్పటికే అధికారులు పర్యటించి ప్రతిపాదనలు రూపొందించారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టి, గిరిజనులకు అవగాహన కల్పించారు. ఇక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు.

మండలం	గ్రామాలు
ఎస్.కోట	కొత్తపాలెం, పుణ్యగిరి
వేపాడ	గదబవలస
బాడంగి	ఆకులకట్ట
తెర్లాం	తమ్మయ్యవలస

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణమూర్తి

ఐటీడీఏ సాధనకు ఐక్య పోరాటం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంతం గుమ్మలక్ష్మీపురంలో ఐటీడీఏ ఏర్పాటుకు గిరిజనులు ఐక్యంగా పోరాటం చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి పిలుపునిచ్చారు. గుమ్మలక్ష్మీపురంలోని యువత శిక్షణ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారుల సౌలభ్యం కోసం పార్వతీపురంలో ఐటీడీఏ కొనసాగించడం సరికాదన్నారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో 66 శాతం గిరిజనులు ఉన్నారని, పార్వతీపురంలో 6 శాతం మాత్రమే ఉన్నారన్నారు. దీనిపై గ్రామ స్థాయిలో సంతకాలు సేకరిస్తామన్నారు. నాయకులు మంగడు, సన్యాసిరావు, హైమావతి, రామకృష్ణ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

WANTED SPECIAL TEACHERS
SAIKOR SCHOOL OF KNOWLEDGE

We are looking for enthusiastic, innovative and qualified teachers for handling specially abled children in the fields of HI,IC and VI

Posts:
1. Special Educator for intellectual Challenged Children - 1 Post
2. Special Educator for Hearing Impaired Children and Speech Theraphy - 1 Post
3. Special Educator for Visually Impaired Children - 1 Post

Gender: Male or Female

Note:
The candidate should have Competitive Knowledge in respective field Attractive Salary and accommodation on Mutual Nagotiations

Contact:
CAMPUS CHALLENGE,Konada Junction,Kotha Kopperla(Village),
Pusapatirega(Mandal), Vizianagaram(District)
Cell: 8790366699 Website: www.campus-challenge.org

ఆదర్శప్రాయుడు శ్రీరాముడు

సాయికుమార్, నాగఫణిశర్మ తదితరులకు సత్కారం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: శ్రీరామాయణ శంఖారావం పేరుతో వాల్మీకి రామాయణంపై రామనారాయణంలో జరుగుతున్న మహాసదస్సు ఆదివారంతో ముగిసింది. చివరిరోజు బృహత్ ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ, జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, అంతర్వేది కృష్ణమాచార్యస్వామి, సంతోష్‌కుమార్ ప్రణవానందదాస్, అశీష్ తదితరులు రామాయణంలోని విలువలను వివరించారు. శ్రీరాముడు ఆదర్శనీయుడని, ప్రజలంతా ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ నారాయణం ట్రస్టు సభ్యులు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సినీ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, భాగవత శ్లోకాలు, భగవద్గీత పద్యాలు ధర్మమార్గాన్ని సూచిస్తాయన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తెలియజేయాలని కోరారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సత్కరించారు.

విద్యార్థిని చికిత్సకు ఉపాధ్యాయిని రూ.లక్ష సాయం

జామి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం కుమరాం కస్తూర్బా విద్యాలయంలో కంప్యూటర్ ఉపాధ్యాయినిగా చేస్తున్న గౌరీమాధవి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి.శ్రీలక్ష్మి ఇటీవల చిన్నాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం తగరపువలసలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని చికిత్సకు ఆర్థిక భరోసా కల్పించడానికి గౌరీమాధవి ముందుకొచ్చారు. తన తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్క సూరిదేముడు, భర్త వెంకట శ్రీను, సోదరి రూప, ఆమె భర్త రవితేజ తదితర కుటుంబ సభ్యుల సహకారంతో రూ.లక్ష సేకరించారు. ఈ నగదును శనివారం రాత్రి తగరపువలసలోని ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి తల్లి వరలక్ష్మికి అందజేశారు.

విద్యార్థిని కుటుంబానికి నగదు అందిస్తున్న గౌరీమాధవి

EENADU
Classifieds

BUSINESS SERVICES

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హౌస్ కీపింగ్ సర్వీస్ మీ ఇంటి వద్దకు వచ్చి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హౌస్, సోఫాసెట్, డస్ట్ గ్లాస్, వాటర్ ట్యాంక్ Etc.,) ✆ 8520804641, 9959138591.

HEALTH & CARE

AYURVEDIC

డా॥ కె.ప్రసాదరావు M.D (Ay.) గారి సహస్ర ఆయుర్వేద క్లినిక్ : దీర్ఘకాల వ్యాధులకు ఉత్తమ చికిత్స అందించబడును. Cont : R&B గెస్ట్ హౌస్ దగ్గర, SBI ATM వెనుక, విజయనగరం. ✆ 9491930658.

REAL ESTATE

FLAT FOR SALE

VZM - RK టౌన్‌షిప్‌లో RK టవర్స్‌లో గవర్నమెంట్ కాలేజ్ దగ్గర 3rd ఫ్లోర్‌లో 2 B/R 1080 Sft Flat కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. సంప్ర : 9966514213.

PLOT FOR SALE

VZM- VSP హైవే అయినాడ 5th బెటాలియన్ దగ్గర వెంటనే ఇంటిని కట్టుకునే VMRDA ప్లాట్లు అతితక్కువ ధరలో బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9971116164.

బొబ్బిలి-రామభద్రపురం హైవే ఆనుకొని 340 గజాల స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీస్ ఓన్లీ ✆ 9996298999.

గజం: 4999/- మాత్రమే. VZM - గజపతినగరం (NH-43) హైవేకి 3 KM దూరంలో స్థలములు మరియు జమ్ము జంక్షన్, గునుపూరుపేట దగ్గర ఉడా ప్లాట్స్ (గజం 10999/-) కలవు. ✆ 8074200925.

TO LET

COMMERCIAL

బొబ్బిలి టౌన్ RTC కాంప్లెక్స్, హీరోహోండా షోరూం ప్రక్కన 1300 Sq. షాపు అన్నిసౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 9949812686, 6302249259.

JOBS

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 90008 66020

30 మందికి వంట చేయుటకు అనుభవం కలిగిన ఆడ వంట మనిషి ఉండిపోయేలా కావలెను. 12 వేలు జీతం, వసతి, భోజన సదుపాయం కలదు. కైలాసగిరి వైజాగ్ ✆ 7093485792.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వైజాగ్ & శ్రీకాకుళంలో పనిచేయుటకు టీమ్ లీడర్స్ & ప్రమోటర్స్ కావలెను. అర్హత 10 to డిగ్రీ పాస్ (or) ఫెయిల్ 12 K to 25 K ఇంటర్వ్యూ 30th శ్రీకాకుళం Cont : 8919893509.

Receptionist and Waiter Jobs at Hotel Winsar Park, Opp KGH, Vizag. బాయ్స్ & గర్ల్స్ కావలెను. Interview at 10 am all days : బాయ్స్‌కు వసతి భోజనం M: 9849581868.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఒడిసిపట్టి.. సిరులు పండించి

సాలూరు, మక్కువ ఏజెన్సీ ప్రాంతాల్లో కొండలపై సిరుల పంట ఔరా అనిపించేలా కనువిందు చేస్తోంది. కొదమ, నంద, దుగ్గేరు, కొఠియా గ్రామాల పరిధిలో వరి పంట సాగుతో అక్కడి కొండలు పచ్చని పైరుతో దర్శనమిస్తున్నాయి. ఇక్కడి గిరిజన రైతులు బండరాళ్లను గట్టులుగా చేసి చిన్నచిన్న పొలాలుగా తయారుచేసి సాగు చేపడుతున్నారు. పైనుంచి వస్తున్న ఊట నీటిని ఒడిసిపట్టి.. పొలాలకు మళ్లిస్తున్నారు. మంచి దిగుబడులు సాధిస్తున్నామని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, మక్కువ

కోటదుర్గ ఉత్సవాలకు విరాళాలు

ఏర్పాట్లపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

పాలకొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొండలో కోటదుర్గమ్మ పండగను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ఆదివారం పి.కొండలరావు ఆధ్వర్యంలో సభ్యులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నాగవంశంవీధి కూడలిలో యాత్ర నిర్వహించనున్నామన్నారు. నిధుల కొరత లేకుండా పది రోజుల పాటు నిర్వహణకు కొండలరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు జి.సంతోష్, రుద్రకోటేశ్వరరావు, డి.వెంకటరమణ, నందాన రమేష్, మార్వాడీలు రూ.50 వేల చొప్పున, శిల్లా గుప్తా, గార దుర్గారావు రూ.25 వేల చొప్పున, సారిపల్లి సంతోష్, గోవింద్ చెరో రూ.20 వేలు, సంతోష్ రూ.10 వేలు విరాళంగా ప్రకటించారు.

విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్తు దీపాలతో వెలుగులీనుతున్న పైడితల్లి ఆలయం
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఇక క్రీడా పండగ

ప్రతిపాదిత పనులివీ..

★ నగరంలో రాజీవ్ మైదానం 9 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ ట్రాక్‌లు, బాక్సింగ్, బ్యాడ్మింటన్ కోర్టులున్నాయి. టెన్నిస్ కోర్టు నిర్మాణంలో ఉండగా, సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టు కోసం తాజాగా ప్రతిపాదనలు చేశారు. గ్యాలరీ కిందున్న గదులను వివిధ రకాలుగా వినియోగించేందుకు సిద్ధం చేయనున్నారు. ★ 72 ఎకరాల విస్తీర్ణంలో విజ్జీ మైదానముంది. ఇందులో రూ.6 కోట్లతో నిర్మించిన మల్టీ పర్పస్ ఇండోర్ మైదానం త్వరలో అందుబాటులోకి రానుంది. గత ప్రభుత్వం నిలిపివేసిన రాష్ట్ర క్రీడా పాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దృష్టి సారిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుతం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, తైక్వాండో, యోగా, ఫుట్‌బాల్ కోర్టులతో పాటు అథ్లెటిక్స్, సైక్లింగ్ ట్రాక్‌లున్నాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రికెట్ పిచ్ కూడా ఉంది.

విజయనగరం విజ్జీలో మల్టీ పర్పస్ మైదానం

బాస్కెట్‌బాల్, సింథటిక్ కోర్టులు.. హాకీ ట్రాక్.. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్.. రెసిడెన్షియల్ ఆర్చరీ, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్ అకాడమీలు.. వీటన్నింటితో పాటు క్రీడాకారులకు పూర్తిస్థాయిలో వసతులు.. విద్యలనగరంలో క్రీడారంగం అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలివి.. ఏర్పాటుకు యంత్రాంగం సైతం సిద్ధమైంది.. త్వరలోనే సంబంధిత పనులు పట్టాలెక్కే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, విజయనగరం క్రీడావిభాగం

మరిన్ని..

విజ్జీలో ఖేలో ఇండియా పథకంలో భాగంగా బాక్సింగ్ హాల్ నిర్మించారు. త్వరలో ఇక్కడ బాక్సర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. కేంద్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాయ్) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ల పేరుతో ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ రెసిడెన్షియల్ అకాడమీల ఏర్పాటుకు వివరాలివ్వాలని ఇప్పటికే ఆదేశించింది. అలాగే రూ.10 కోట్లతో హాకీ, సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌లు కూడా నిర్మించాలనే ప్రతిపాదనలున్నాయి.

*

డీఎస్‌ఏ ఇండోర్ మైదానం ప్రాంగణంలో ఉన్న ఖోఖో, కబడ్డీ అకాడమీని మళ్లీ తెరవనున్నారు. ఇప్పటికే నివేదిక పంపించినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ రెండూ అందుబాటులోకి వస్తే 16- 20 ఏళ్ల వయసు గల వారికి శిక్షణ ఇస్తారు.

గత ప్రభుత్వంలో ఇలా..

గత ప్రభుత్వ హయంలో క్రీడా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. 2014లో తెదేపా ప్రభుత్వం ప్రారంభించిన మల్టీపర్పస్ మైదానం నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కాగా.. వైకాపా వచ్చాక మిగిలిన 10 శాతం పూర్తిచేయలేకపోయింది. రూ.కోట్లతో నిర్మించిన పలు క్రీడా కోర్టులను పక్కనెట్టేసింది. శిక్షకులను సైతం తీసేసింది. ఉత్తరాంధ్రకే తలమానికంగా నిలుస్తుందని భావించిన క్రీడా పాఠశాలను ఎత్తేసింది. చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, బొబ్బిలి, గజపతినగరం, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాల్సిన క్రీడా వికాశ కేంద్రాల ఊసెత్తలేదు. వీటన్నింటినీ తిరిగి ప్రారంభించనున్నారు.

ప్రణాళికలు సిద్ధం..

ఇప్పటికే వివిధ రకాల ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు వస్తే పనుల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. అధునాతన ట్రాక్‌లు, పూర్తిస్థాయి వసతులతో అకాడమీలు రానున్నాయి. విజ్జీలో సర్.విజ్జీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నాం. గతంలో ఆగిపోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభిస్తాం.

– ఎస్.వెంకటేశ్వరరావు, క్రీడా అధికారి, విజయనగరం

నిడగల్లులో దాహం కేకలు

సీతానగరం మండల సరిహద్దు గ్రామం నిడగల్లులో కొన్ని రోజులుగా గ్రామస్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కుళాయిలు అన్ని ఇళ్లకు వేయకపోవడంతో నీరు రావడం లేదని పలువురు చెబుతున్నారు. శిఖా వీధిలో రెండు నెలలుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామంలోని కోనేరు నీరుతో దాహం తీర్చుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి తిరుపతిరావు వద్ద ప్రస్తావించగా.. తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సీతానగరం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సరస్వతి విగ్రహం వద్ద స్నేహితులు

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1992 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక వద్దకు చేరుకొని గతంలోని జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. తరగతి గదుల్లో తిరుగుతూ ఆనందంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసేందుకు నిర్ణయించారు.

విద్యుత్తు సమస్యలపై దృష్టి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం, సరఫరాలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పని చేయాలని ట్రాన్స్‌కో ఎస్ఈ చలపతిరావుకు కలెక్టరు శ్యామ్ ప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్ఈగా నియమితులైన చలపతిరావు ఆదివారం కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టరు శ్యామ్‌ప్రసాద్‌కు మొక్క అందిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ చలపతిరావు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? లచ్చయ్యపేటలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. - **శివకుమార్**

● పరిశీలించి కొత్తవి అమర్చుతాం. - **మురళీ, పంచాయతీ కార్యదర్శి** – సీతానగరం

? నర్సిపురం పెద్దవీధిలో మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడంలేదు - **వి.కుమార్**

● పరిశీలించి చర్యలు చేపడతాం. - **మూర్తి, ఈవోపీఆర్డీ** – పార్వతీపురం గ్రామీణం

? నారన్నాయుడువలస జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం గోతులుగా మారింది. విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. - **తల్లిదండ్రులు**

● మైదానం బాగు చేసేలా చర్యలు చేపడతాం. - **ఎస్.సింహాచలం, ఎంఈవో**

– న్యూస్‌టుడే, బలిజిపేట

వేతన బకాయిలు కోరుతూ నిరసన

సాలూరు గ్రామీణం: పాఠశాల స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిటు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు కోరారు. స్వీపర్ల సంఘం కార్యదర్శి ఎం.లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి నెలా 5లోపు వేతనం, మూడు నెలల బకాయిలు చెల్లించాలని, పి.ఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు.

కోటదుర్గ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

ముఖాముఖి

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మ ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. అమ్మ దర్శనానికి లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు నగర పంచాయతీ కమిషనర్ **ఎస్.సర్వేశ్వరరావు** తెలిపారు. ప్రజలకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవాలకు సంబంధించి మరిన్ని వివరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

అందుబాటులో తాగునీరు..

పాలకొండ పట్టణంలో 15 చోట్ల చేతి పంపులు మరమ్మతులకు గురైనట్లు గుర్తించాం. రూ.5 లక్షలతో అవసరమైన బోరు పరికరాలు ఇటీవల రప్పించాం. ప్రస్తుతం మరమ్మతుల పనులు జరుగుతున్నాయి. రెండు రోజుల్లో బోర్లన్నీ వినియోగంలోకి తీసుకొస్తాం. కుళాయిలు లేని ప్రాంతాలకు ట్యాంకర్లు పంపిస్తాం. మిగిలిన ప్రాంతాల్లో కుళాయిల ద్వారా సాధారణ రోజుల కంటే ఎక్కువ సమయం సరఫరా చేస్తాం.

నలుగురు సిబ్బందిపై చర్యలు..

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ఉంచుతాం. ఎవరైనా ప్రజలకు సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు. ప్రజల నుంచి ఫిర్యాదు రావడంతో ఇప్పటికే నలుగురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నాం.

పారిశుద్ధ్యంపై దృష్టి..

ఉత్సవాలకు ఇతర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు వస్తుంటారు. వారు ఇబ్బందులు పడకుండా పారిశుద్ధ్య పనులు చేపడతాం. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పాటు మరో 17 మంది కార్మికులను అదనంగా నియమించేందుకు ప్రభుత్వం తాజాగా అనుమతి ఇచ్చింది. రోజూ వీధులు శుభ్రం చేయిస్తాం. ఎక్కడా చెత్త లేకుండా చూస్తాం. వర్షాలు పడుతున్నందున అంటురోగాలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లిస్తాం.

రూ.10 లక్షలతో అంచనాలు..

దసరా రోజుల్లో పట్టణంలో అంధకార సమస్య లేకుండా చర్యలు చేపట్టాం. ఇప్పటికే రూ.10 లక్షలతో అంచనాలు రూపొందించాం. మరమ్మతుల సామగ్రి కొనుగోలు చేశాం. వీటితో దీపాలు బాగు చేస్తాం. అవసరమైన చోట దీపాలు ఏర్పాటు చేసేలా చూస్తాం.

పది రోజులు ప్రత్యేక విధులు..

ఆలయంలో ఉత్సవం జరిగే పది రోజుల్లో ప్రత్యేకంగా 12 మంది పారిశుద్ధ్య కార్మికులను తాత్కాలికంగా నియమించాం. వీరు విడతల వారీగా ఆలయ ప్రాంగణంలో ఉంటూ విధులు నిర్వహిస్తారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదం వండేందుకు, తాగునీటి సదుపాయం కోసం ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందుబాటులో ఉంచుతాం.

క్యూలైన్లలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

మలుపులో తుప్పల తొలగింపు

స్పందనకు వందనం

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట-పెదపెంకి ప్రధాన మార్గంలో మలుపుల్లో పెరిగిన తుప్పలను ర.భ.శాఖ అధికారులు తొలగించారు. 'ఈనాడు'లో ఈ నెల 24న 'తుప్పలతో పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికతో ప్రచురితమైన చిత్రవార్తపై స్పందించారు. జేఈ జయరాజు ఆదేశాలతో సిబ్బంది మలుపుల వద్ద ప్రమాదం లేకుండా మొక్కలు తొలగించారు.

❖ **బలిజిపేట గ్రామీణం:** అరసాడలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం కొంత కాలంగా నిర్వహణకు దూరమైంది. దీనిపై స్థానికులు ఇటీవల ఈనాడు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేశారు. వార్త ప్రచురించగా పంచాయతీ కార్యదర్శి శ్రీహరి స్పందించారు. కేంద్రం వద్ద శుభ్రత చర్యలు చేపట్టారు. సంపద తయారీ జరిగేలా చూస్తామన్నారు.

పశువుల యజమానులకు నోటీసులు

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని గుచ్చిమిలో రహదారులపై పశువులను కడుతుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ నెల 23న 'మేమున్నాం.. మీకు తోడుగా'కు స్థానికులు విన్నవించారు. సమస్యను కార్యదర్శి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సర్పంచి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు జగదీశ్ పశువుల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం మార్పు

ఇంటిలో చిన్నారులు

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ మండలం నంద గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చారు. పురాతన పెంకిటిళ్లలో ప్రమాదస్థితిలో విద్యార్థులను ఉంచిన అంశంపై శనివారం ఈనాడులో ప్రచురించిన 'చిన్నారులకేం తెలుసు.. ప్రమాదం పొంచి ఉందని' కథనానికి అధికారులు స్పందించారు. ఐసీడీఎస్ సీడీపీవో అనంతలక్ష్మి చొరవతో గ్రామంలోని ఓ స్లాబు ఇంటి ఆవరణకు మార్చినట్లు సూపర్‌వైజర్ లీలావతి తెలిపారు.

కుళాయిలకు మూతలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ముదలవలస గ్రామంలో వీధి కుళాయిలకు మూతలు ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రధాన మార్గంలో కుళాయి నుంచి తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు ఈ నెల 27న ఈనాడు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. వార్త ప్రచురించగా ఈవోపీఆర్డీ జీవీఆర్ మూర్తి స్పందించారు. కార్యదర్శి పుణ్యవతి ఆధ్వర్యంలో మూతలు బిగించారు.

జాతీయ పోటీలకు మన్యం విద్యార్థులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బొడ్డవలస బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పది, తొమ్మిదో తరగతి చదువుతున్న పి.జనార్దనసాయి, బి.నితిన్‌సాయి మనోహర్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వీరు కర్నూలు, కశ్మీర్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ఆశీర్వాదం, పీడీ విద్యాసాగర్, పీఈటీ నాయుడు తెలిపారు.

ఉపాధ్యాయులతో విద్యార్థులు

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎం.వరుణ్‌సందేశ్, ఎ.దివాన్ హ్యాండ్ బాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రాణించారు. గుంటూరులో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని ప్రధానోపాధ్యాయుడు ఎ.గోవిందరావు, పీడీ పి.చంద్రమోహన్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మురుగు కాలువలు లేక పాట్లు

పాలకొండ పట్టణం గారమ్మకాలనీలో పూర్తిస్థాయిలో వీధి కాలువలు లేకుండా పోయాయి. దీంతో మురుగు సక్రమంగా ప్రవహించని పరిస్థితి నెలకొంది. రాయుడుకోనేరు గట్టును ఆనుకొని వెనుకభాగంలో కాలువ లేకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన, దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ కాలువల నిర్మాణానికి తవ్వి వదిలేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే తదుపరి చర్యలు చేపడతామని నగర పంచాయతీ ఏఈ దేవిశ్రీప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

లతలతో పొంచిఉన్న ప్రమాదం

పార్వతీపురం పట్టణంలోని ఎస్ఎన్‌పీ కాలనీలో విద్యుత్తు స్తంభం చుట్టూ లతలు అల్లుకున్నాయి. దీంతో కొద్దిపాటి వర్షాలకే విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతోంది. స్తంభంతో పాటు పక్కనున్న విద్యుత్తు నియంత్రిక పైకి తీగలు వెళ్లడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ మురళీ కృష్ణ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి లతలు తొలగించేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

వంతెనపై గుంతలతో చింత

వీరఘట్టం మండలం వట్టిగెడ్డ వంతెనపై నిర్మించిన రహదారి గుంతలుగా మారింది. తారు ఊడిపోయి అధ్వానంగా తయారైంది. వర్షాలకు గుంతల్లో నీరు చేరి కనిపించడంలేదు. చోదకులు ఆదమరిచి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పాలకొండ, సీతంపేట, భామిని, శ్రీకాకుళం, పార్వతీపురం, ఒడిశాకు ఈ వంతెన మీదుగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ర.భ.శాఖ జేఈ జగన్మోహనరాజు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం

ఇన్‌ఛార్జి డీఈగా జీవీ రమణ

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ జలవనరులశాఖ ఇన్‌ఛార్జి డీఈగా సోంపేట డీఈ జీవీ రమేష్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన డీఈ డి.రవికుమార్‌ను కురుపాం బదిలీ చేశారు. పాలకొండ సెక్షన్-2 ఏఈగా శంకరరావు, సెక్షన్-1కు కరకట్టల ప్రత్యేక విభాగం ఏఈ కార్తీక్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

సమస్యల పరిష్కారానికి వినతి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని బిత్రపాడు గ్రామంలో సీసీ రహదారులు, కాలువలు నిర్మించాలని ఎమ్మెల్యే టి.జగదీశ్వరికి గ్రామస్థులు వినతిపత్రం ఇచ్చారు. ఆదివారం గుమ్మలక్ష్మీపురంలో ఆమెను కలిసి సమస్యలు విన్నవించారు. ఎన్టీఆర్ గృహాలకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని కోరారు.

నేడు కౌన్సిల్ సమావేశం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పురపాలక సాధారణ సమావేశం అధ్యక్షురాలు బి.గౌరీశ్వరి అధ్యక్షతన సోమవారం నిర్వహిస్తున్నట్లు కమిషనరు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే బి.విజయచంద్ర పాల్గొంటారని తెలిపారు. అధికారులు, కౌన్సిల్ సభ్యులు హాజరుకావాలని కోరారు. ● **జియ్యమ్మవలస:** ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా సమన్వయ సమావేశం సోమవారం నిర్వహిస్తామని ఏపీవో కె.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని చెప్పారు.

వినియోగంలోకి సంపద కేంద్రం

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తవలస పంచాయతీ పరిధిలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సర్పంచి అనితకుమారి ప్రారంభించారు. ఈ నెల 1న సువర్ణముఖి నదిలో వరద ఉద్ధృతిని పరిశీలించిన కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గ్రామంలో పర్యటించి కేంద్రాన్ని చూశారు. అసంపూర్తిగా ఉండటంతో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించడంతో అధికారులు చర్యలు చేపట్టారు.

కంచాల బహూకరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ వెంకటరాయుడు కోనేరు గట్టుపై అమలవుతున్న నిత్యాన్నదానానికి బూర్జ మండలం తుడ్డలికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోరాడ కుమార్ ఆదివారం రూ.10 వేలు విలువ చేసే స్టీలు కంచాలను నిర్వాహకులు ఎస్వీ ప్రసాదరావుకు అందజేశారు. జిల్లెళ్లమూడి అమ్మసేవా సమితి నిర్వాహకులు బౌరోతు శంకరరావు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం సమకూర్చారు.

సమన్వయంతో దాడులు చేపట్టాలి

సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ రవికుమార్

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్లలో చోరీలు, గంజాయి రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని రైల్వే లైన్స్ సీఐ (విశాఖ) రవికుమార్ సూచించారు. ఆదివారం పార్వతీపురం రైల్వే అవుట్ పోస్టు ఠాణాను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆర్పీఎఫ్‌తో సమన్వయం చేసుకొని నేరాల నియంత్రణ చేపట్టాలన్నారు. ఆంధ్ర- ఒడిశా సరిహద్దు కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేడు వినతులు స్వీకరణ

సీతంపేట, సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ, సాలూరు ఎంపీడీవో కార్యాలయాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై వినతులు అందజేసుకోవాలని సూచించారు.

ప్రజల గుండెల్లో ఏచూరికి స్థానం

నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సీతారాం ఏచూరి ప్రజల గుండెల్లో ఉంటారని వామపక్ష, పాలకపక్ష నాయకులు అన్నారు. ఆయన సంస్మరణ సభను ఆదివారం పార్వతీపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఏచూరి చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాలు చేయాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బరావమ్మ, వైకాపా జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు, తెదేపా నాయకులు జి.వెంకటనాయుడు, సిటు నాయకులు ఆర్.వేణు, మన్మథరావు, శ్రీదేవి, జి.వెంకటరమణ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 3 నుంచి మల్లెమ్మ ఉత్సవాలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం దారిమల్లిలోని మల్లెమ్మ తల్లి దసరా నవరాత్రి మహోత్సవాలు అక్టోబర్ 3 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, వినోద కార్యక్రమాలు, నృత్య పోటీలు నిర్వహిస్తామన్నారు. నృత్య పోటీల్లో పాల్గొనే బృందాలు ప్రవేశ రుసుం రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు నంబర్లు 63000 07300, 96527 70425, 78935 34384లను సంప్రదించాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన 1) విశాఖపట్నం, ఎమ్.వి.పి కోలనీ కాపురస్తులు బి. సరోజిని దేవి, 2) విశాఖపట్నం బస్తీ, సింహాచలం కాపురస్తులు పి.సుజాత, 3) విశాఖపట్నం బస్తీ, పి.ఎమ్. పాలెం కాపురస్తులు కె.జయలక్ష్మి, 4) విజయనగరం జిల్లా సాలూరు కాపురస్తులు కె.వెంకటరత్నం, 5) హైదరాబాద్ కాపురస్తులు సి. హేమలత, 6) హైదరాబాద్ కాపురస్తులు ప్రభా సుందర్ గార్లు యిచ్చిన భోగట్టాపై యిస్తున్న బహిరంగ ప్రకటన. మా క్లయింట్లు సోదరులైన 1) కె.సంజీవరావు నాయుడు, 2) కె.సత్యవతి భర్త తిరుపతిరావు (లేటు), 3) కె. రమేష్ నాయుడు అనువార్లు నా క్లయింట్లు తల్లి గారు అయిన శ్రీమతి (లేటు) కె. మహాలక్ష్మి భర్త కె. రామమూర్తి నాయుడు గారి ద్వారా దఖలుపడిన ఈదిగువ షెడ్యూలులో తెలిపిన ఉమ్మడి ఆస్తిని నా క్లయింట్లు యొక్క సోదరులు ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు రూఢీగా తెలియవచ్చినది. కావున సదరు ఆస్తిపై పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులతో పాటుగా నా క్లయింట్లుకు కూడా సమాన హక్కులు ఉన్నందున ఎవ్వరైనా సదరు ఆస్తిపై ఇతరులు ఎవ్వరైనా క్రయ విక్రయాలు జరిపిన యెడల అటువంటి వ్యవహారములు చెల్లవని, నష్టపోవుదురని తెలియపర్చడమైనది.

షెడ్యూలు:- పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మున్సిపాలిటీ, పార్వతీపురం గ్రామం తాలూకా, వార్డు నెం.1 మెయిన్ రోడ్డు 130 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలములో నిర్మితమైన అసెస్మెంట్ నెం. 1091007626, కరెంట్ మీటర్ నెం. 12214ఏ00100 4007 కలిగిన ఆర్.సి.సి డాబా ఇంటికి హద్దులు:

తూర్పు : మెయిన్ రోడ్డు
పడమర : సి. హెచ్. వి.వి సత్యనారాయణ రెడ్డి గారి ఇల్లు
ఉత్తరం : మోనంగి లక్ష్మి గారి ఇల్లు
దక్షిణం : నా క్లయింట్లు యొక్క షాపులు మరియు (లేటు) కె.తిరుపతి నాయుడు గారి ఇల్లు

A. OMKUMAR, ADVOCATE
Cell: 9491313636

బరిలో దిగితే పతకమే

జిల్లాలోని గ్రామీణ యువత క్రీడా స్ఫూర్తి చాటుతున్నారు. సౌకర్యాలు అంతంతమాత్రమే అయినా నిత్య సాధనతో విజయాలు సాధిస్తున్నారు. నచ్చిన క్రీడలో మెలకువలు నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు ఒడిసి పడుతున్నారు. ఓ వైపు చదువులు.. మరో వైపు క్రీడల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఉద్యోగం చేస్తూ..

పార్వతీపురంలోని ఎస్ఎన్‌పీ కాలనీకి చెందిన జీరు ఉమాకాంత్‌రెడ్డి న్యూరో ఫిజియోథెరపిస్టుగా సేవలు అందిస్తున్నారు. ఈయన తండ్రి జీరు నగేష్‌రెడ్డి అంధత్వ నివారణ సంస్థ జిల్లా అధికారి. తల్లి శిరీషరెడ్డి గృహిణి. ఉమాకాంత్‌కు చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి ఎక్కువ. క్రికెట్, షటిల్, చదరంగం పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పతకాలు పొందారు. ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ బౌలర్, మ్యాన్‌ఆఫ్‌ద మ్యాచ్‌గా నిలిచారు. విశాఖ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో 2022లో జరిగిన చెస్ పోటీల్లో ప్రథమ స్థానం, 2021, 2022ల్లో రాష్ట్ర స్థాయి షటిల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి పతకాలు సాధించారు. నిత్య సాధనతో క్రీడల్లో రాణిస్తున్నట్లు తెలిపారు.

ఆల్‌రౌండర్ రేణుక..

ఈమె పేరు బొమ్మిక రేణుక. ఉత్తరావల్లికి చెందిన బాలిక పార్వతీపురం ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. ఈమె తల్లిదండ్రులు సావిత్రి, రాము వ్యవసాయం చేస్తుంటారు. రేణుక 2023 జనవరిలో పంజాబ్‌లో జరిగిన జాతీయ స్థాయిలో హాకీ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. ఇటీవల అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఈమె జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. తిరుపతిలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లోనూ ప్రతిభ కనబర్చి ప్రశంసాపత్రం దక్కించుకుంది. ఇటీవల పార్వతీపురంలో జరిగిన జిల్లా స్థాయి మారథాన్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. హాకీ, ఫుట్‌బాల్, పరుగు పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించమే లక్ష్యమని చెబుతోంది.

జాతీయ స్థాయిలో ప్రతిభ..

పార్వతీపురం జిల్లా కేంద్రంలోని బంగారమ్మ కాలనీకి చెందిన సాహు అఖిల పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ చదువుతోంది. తండ్రి శ్రీహరి పెయింటర్‌గా పని చేస్తున్నారు. తల్లి గౌరి గృహిణి. అఖిలకు చిన్నప్పటి నుంచి విలువిద్య అంటే మక్కువ. స్థానికంగా గాంధీ మాస్టారు వద్ద సాధన చేసి 2023లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించింది. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని నాలుగు పతకాలు సాధించింది. విలువిద్యలో దేశానికి పతకం అందించడమే తన ధ్యేయమని చెబుతోంది.

పరుగులో సత్తా..

కురుపాం మండలంలోని తుమ్మివానిగూడకు చెందిన ఎం.నరేష్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు చదువుతున్నాడు. మారుమూల గ్రామానికి చెందిన ఈ విద్యార్థి వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నాడు. చిన్ననాటి నుంచి పరుగు పోటీలకు వెళ్తూ సత్తా చాటుతున్నాడు. ఇటీవల పార్వతీపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించాడు. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ స్వర్ణం గెలిచాడు. నవంబరు 10న గోవాలో జాతీయ స్థాయి పోటీల్లో తలపడేందుకు సిద్ధం అవుతున్నాడు.

మినీ రక్షిత పథకం ప్రారంభం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సురేష్, నాయకులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని గడసింగుపురంలో రూ.3 లక్షలతో నిర్మించిన 5 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మినీ రక్షిత మంచినీటి పథకాన్ని ఎంపీపీ సురేష్ ప్రారంభించారు. గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలు నీటిని వృథా చేయొద్దని సూచించారు. తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి డి.లక్ష్మణరావు, అరకు అధికార ప్రతినిధి డి.రామకృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు పి.రాంబాబు, జి.శ్రీరామ్మూర్తినాయుడు, గ్రామస్థులు ఉన్నారు.

గుంతలు పూడ్చిన పోలీసులు

పాలకొండ, న్యూస్‌టుడే: కోటదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఎస్సై ప్రయోగమూర్తి ఆధ్వర్యంలో కార్గిల్ కూడలి వద్ద ఏర్పడిన భారీ గోతుల్లో ఆదివారం పిక్కరాయి వేసి సరిచేశారు. ❖ **సీతానగరం:** సీతానగరం- మక్కువ దారిలో తామరకండి శివారున మలుపు వద్ద రహదారి ఛిద్రమైంది. ప్రయాణికుల ఇబ్బందులపై సర్పంచి ఎం.లలిత స్పందించారు. రాళ్లు, కంకర తెప్పించి రహదారిని చదును చేయించారు.

భారతీయ స్టేట్ బ్యాంక్
సాలూరు శాఖ
విశిష్ట సేవలు అందిస్తున్న చీఫ్ మేనేజర్ మరియు సిబ్బందికి, బ్యాంక్ 67వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ P. అనిష్ కుమార్
చీఫ్ మేనేజర్
వుప్పల జ్యూయల్ పేలస్ A/c
వెండి, బంగారం నగల వ్యాపారం,
మెయిన్ రోడ్, సాలూరు.
ఫోన్: 08964 - 242290
ప్రొ॥ వుప్పల వెంకటేశ్వరరావు

(c) eenadu